## ధరణితో క్షణంలో రిజిస్ట్రేషన్లు



పాలకుర్తి, నవంబర్ 21 : ధరణి వచ్చినందుకే క్షణంలో రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పొద్దున్నే కొడకండ్లు పోయి బ్యాంకులో చలాను తీసుకోవాల్సి వచ్చేది. గంటల తరబడి పడిగాపులు పడే వాళ్లం. పని కాకపోతే తిరిగి ఇంటికి వచ్చే సరికి రాత్రయ్యేది. మరుసటి రోజు మళ్లీ పోవాల్సి వచ్చేది. ఇట్లా మస్తు ఇబ్బందులు పడ్డం. అక్కడ టీ, టిఫన్‌లకు, భోజనానికి ఇలా అనేక డబ్బులు ఖర్చు అయ్యేవి. ధరణి వచ్చిన తరువాత మండలంలోనే ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఖర్చు కూడా తక్కువే అవుతోంది. ఇలాంటి సులువుగా ఉన్న ధరణి తీసేస్తే రైతులు అరిగోస పడుతారు. కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తే మళ్లీ అదే గతి వస్తది.

*- అజ్మీర వెంకన్న, రైతు, హాట్యేతండా, మల్లంపల్లి, పాలకుర్తి*

## రైతులు బాగుపడుడు కాంగ్రెస్‌కు ఇష్టం లేదు



దేవరుప్పుల, నవంబర్ 21 : మూడు గంటల కరెంటిస్తే సాపెలుపు బీడు తడువదు.. అసలు రైతులు బాగుపడుడు కాంగ్రెస్ పార్టీకి ఇష్టముండదు. ఎనుకటి నుంచి ఇదే తంతు. వాళ్లిచ్చే కరెంటుకు తెల్లందాకపొద్దుందాక బావులకాడికి పోవాలే. పురుగు బూసి కుట్టి చావాలే. రైతులు ఇప్పుడు సుఖంగ బతుకుతున్నరు. వాళ్ల కండ్లు రైతుల మీద పడ్డయి. రేవంత్‌రెడ్డి అంటోడు మూడడుగుల పొడుగుంటడట.. ఇటు మూడు గంటల కరెంటంటడు. మరోదిక్కు 10హెచ్‌పీ మోటరంటడు. 10హెచ్‌పీ మోటరు నీళ్లు గుంచి పోస్తే భూమిల నీళ్లుంటయా. ఎవుసం తెల్వని మాటలవి. వాని మూడు గంటల కరెంటొద్దు, 10హెచ్‌పీ మోటరొద్దు. ఉన్నదున్నట్టు ఉండాలంటే మా ఓటు కేసీఆర్‌కే ఏస్తం. కేసీఆర్‌తోని జనం బాగుపడుతున్నరు. కారు గుర్తుకు ఓటేసుడే.

*- జటంగి భిక్షపతి, సింగరాజుపల్లి, దేవరుప్పుల మండలం*



మంత్రి ఎర్రబెల్లికి లేఖ అందిస్తున్న కుమ్మరుల సంఘం రాష్ట్ర నాయకులు

## దేవరుప్పలలో ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

దేవరుప్పుల : మండల వ్యాప్తంగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. ప్రభుత్వ పథకాలు వివరించి కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరారు. గ్రామాల్లో ఈ ఐదేళ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందని, మరోమారు ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కామారెడ్డిగూడెం, బంజరలో సర్పంచులు అంజమ్మ, మాలోత్ కవిత, వైస్‌ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, పార్టీ గ్రామ కమటీ అధ్యక్షులు గిరియాదవ్, గడ్డం ఎల్లయ్య పాల్గొన్నారు.

### ఎర్రబెల్లికి రాష్ట్ర కుమ్మర సంఘం సంపూర్ణ మద్దతు

దేవరుప్పుల : పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతు తెలుపుతూ కుమ్మరులు మంగళవారం లేఖ అందించారు. కుమ్మరుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు రామ్మోహన్ మాట్లాడుతూ కుమ్మరులను గుర్తించిన ప్రభుత్వానికి విధేయులుగా ఉంటామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు నీలిగొండ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి, అసోసియేట్ అధ్యక్షుడు కొన్ని సిద్ధులు, ఉపాధ్యక్షుడు లింగాల జనార్దన్, రుద్రారం సురేశ్, కుమ్మరి హనుమంతు, రాజు ఉన్నారు.

### మన్‌పహాడ్ బైండ్ల కులస్తుల మద్దతు

హైదరాబాద్‌లో నివాసముంటున్న దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికి చెందిన బైండ్ల కులస్తులు మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా నిలుస్తామని లేఖ అందజేశారు. ఒకే కుటుంబానికి చెందిన 35మంది కుటుంబ సభ్యులను మంగళవారం సర్పంచ్ వర్రె మధు, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ కలువగా మద్దతు తెలుపుతూ వారు లేఖ అందించారు. బైండ్ల కుల పెద్దలు కడియం సురేశ్, సుమలత, కడియం నాగరాజు, సరళ, లక్ష్మయ్య, జయమ్మ, నవీన్, పరశురాములు, సంయుక్త, శశిరేఖ, నరేశ్, అశ్విని, శ్రీహరి, మహేశ్, భవానీ, రేణుక, సాయి, చిన్న కొండయ్య, ఉపేందర్, భాస్కర్, రాంచందర్, దేవర్షిణి, చిన్న యాదగిరి, అనూష ఉన్నారు.

### సొంత గూటికి చేరిన ఉపసర్పంచ్ బికోజీ

దేవరుప్పుల మండలంలోని లకావత్ తండా ఉపసర్పంచ్ అజ్మీరా బికోజీకి డబ్బుల ఎరవేసి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేర్చుకోగా మంగళవారం సొంతగూడు బీఆర్‌ఎస్‌లో చేరారు. బికోజీతోపాటు మరికొందరికి డబ్బులు ఇస్తామనడంతో కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండవా కప్పుకున్నారు. బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేయడం ఇష్టం లేక మనసు మార్చుకుని ఉపసర్పంచ్ బికోజీతోపాటు మిగతా నాయకులు హర్యా, బోడ రాములు, బానోత్ నిమ్మా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కట్

- సీఎం కేసీఆర్ సహకారంతో ప్రగతి వేగవంతం
- బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- కొడకండ్ల లో విస్తృత ప్రచారం





స్కూల్ పిల్లలతో సరదాగా మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల, నవంబర్ 21 : ''కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, కటిక చీకట్లు చూసినం.. మళ్లీ అలాంటి రోజులు మనకు రావొద్దు.. ఇందుకు ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలి.. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు అప్పటి రోజులనే గుర్తు చేస్తున్నయి.. కాంగ్రెస్‌కు ఓ టు వేస్తే కటిక చీకట్లు, కరెంటు కోతలే మిగులుతాయి.. సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశా..బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే అభివృద్ధికి బాటలు వేసినట్లే'' అని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని రేగుల, ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, జీబీ తండా, రామవరం, మొండ్రా యి గ్రామాల్లో జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌలి, ఫోక్ సింగర్ కనకవ్వలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మలు, బోనాలతో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రచార సభల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికలు అనగానే ఎవరెవరో వలస పక్షులు వస్తారని, వారి మాటలకు మన భవిష్యత్‌ను పణంగా పెట్టొద్దన్నారు. ఆలోచనతో ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కరెంటు కష్టాలు తప్పవన్నారు. నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొడకండ్ల మండలకేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట్ల విజయ్, కుంచం మోహన్, శివరాత్రి సోమయ్య తదితరులు కాంగ్రెస్ నుంచి మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుం దూరు వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, ఎంపీ ధరావత్ జ్యోతి, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, టీఎస్‌ఈజీసీ సభ్యుడు అందె యాక య్య, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, రైతు బంధు సమితి మండ ల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫో రం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, వైస్ ఎంపీపీ వీరస్వామి, సొసైటీ వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, బీఆర్‌ఎస్ యూ త్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యా, సర్పంచులు, పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Marapaka Sudha W/o M. Venkataiah Resident of H.No. 5-71/2, Krishnaji Gedem, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు వరంగల్ పరిధి, ఘణపూర్ (స్టే) సబ్-రిజిస్ట్రార్ పరిధి, జనగామ జిల్లా, రెవిన్యూ మండలం చిల్పూరు, గ్రామ పంచాయతీ క్రిష్ణాజిగూడెం, క్రిష్ణాజిగూడెం గ్రామ మందలి ఇ.నె. 5-71/2 గల దాని మొత్తం విస్తీర్ణం 317 చ.గ.లు సమము 265.053 చ.మీ.లు మరియు ఇందులో నిర్మాతమైయున్న ఆర్.సి.సి. గృహ విస్తీర్ణం 50.22 చ.గ.లు సమము 452 చ.అ.లు గల గృహంనకు హద్దులు: ఉత్తరం: మారపాక స్వామి గారి ఇల్లు, దక్షిణం: B.T. రోడ్డు, తూర్పు: C.C. రోడ్డు, పడమర: శీలం కొమురమ్మ గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

## గిరిజనుల కష్టాలు తీర్చిన కేసీఆర్

- మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి
- ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించండి..
- ఎన్నికల ప్రచారంలో ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు



గిరిజనులతో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల, నవంబర్ 21 : ''తండాల్లో నేడు స్వయం పాలన వచ్చింది.. కోట్లతో అభివృద్ధి జరిగింది.. మరి మీరంతా కేసీఆర్ పక్షాన నిలబడరా..? ఎర్రబెల్లికి ఓటెయ్యరా''..? అని ప్రశ్నించారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు. మండలంలోని తండాల్లో మంగళవారం ఆమె ప్రచారం నిర్వహించారు. పడమటింట తండాల్లో మొదలైన ప్రచారం, లక్మ్మాతండా, సీత్యాతండా, లకావత్ తండా(డీ)పొట్టిగుట్టతండా, దేవునిగుట్ట తండా, లకావత్ తండా తూర్పు. దుబ్బతండా, పెదతండా, ధర్మ తండా, చిప్పరాళ్ల బండతండా, నల్లకుంట తండాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ తండాలను అభివృద్ధి చేసిన దయాకర్‌రావుకే ఓటడిగే హక్కు ఉందన్నారు. ఏమీ తెలియని విదేశీయురాలు కాంగ్రెస్ పక్షాన నిలబడితే ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. ఆపదో ఉన్నానని పిలిస్తే పలికే దయాకర్‌రావును మరోసారి ఓటుతో ఆదరించాలని ఆమె ఓటర్లను కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు జాటోత్ కంస్యా, కవిత, శంకర్, బాలూనాయక్, లకావత్ సత్తెమ్మ, బానోత్ విజయ, శ్రీనివాస్, రాజన్న, కోక్యానాయక్, ఎంపీటీసీలు లవుడ్యా ఉపేందర్, దుబ్బాక కవిత, యాకూనాయక్, గుగులోత్ ఆశాజ్యోతి, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు మోర్ సింగ్, జైయేందర్, లాలూ నాయక్, రవినాయక్, శ్రీ రాములు, అచ్యానాయక్, కిషన్, బాలూనాయక్, సంతోష్ ఉన్నారు.

**అనాథ పిల్లలకు ఉచిత వసతి**

అనాథ పిల్లలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆర్ఫనేజ్ హోమ్‌లో చేర్పించాలని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ : డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్: పెద్ది వెంకటనారాయణ గౌడ్, ట్రెజరర్: బొమ్మినేని పాపి రెడ్డి కోరారు. అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని చదువు మరియు వసతి సౌకర్యము ఉచితముగా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణకు హనుమకొండలోని రాంనగర్‌లో అధునాతనమైన భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణకు కీ॥ శే॥ భోగవల్లి రాజేశ్వర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అనాథ పిల్లల పాలనా, పోషణ చేపెట్టేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంస్థపై నమ్మకంతో మేనేజింగ్ ట్రస్టీ : రిటైర్డ్ ఐఏఎస్ అధికారి : పాపారావు నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లు వివరించారు. ఈ ఆర్ఫనేజ్ హోమ్ లో మొదటగా తల్లి, తండ్రి ఇద్దరు లేని పిల్లలకు ప్రాధాన్యత కల్పించనున్నట్లు, పిల్లలు లభించని పక్షంలో తల్లి లేదా తండ్రిగాని లేని నిరుపేద పిల్లలకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు గల అనాథ పిల్లలకు 30 మందికి ఉచితముగా చదువు మరియు వసతి సౌకర్యము కల్పించనున్నట్లు తెలిపారు. ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణ విజయవంతమైతే హనుమకొండ సమీపంలోని అమ్మవారిపేటలో గల ట్రస్ట్‌కు సంబంధించిన సుమారు అర ఎకరం భూమిని విరాళంగా ఇవ్వడానికి మేనేజింగ్ ట్రస్ట్ : పాపారావు అంగీకారం తెలిపినట్లు పాలకవర్గం పేర్కొన్నారు.

**INDIAN RED CROSS SOCIETY**
# 2-7-941, Opp: Collectorate, Subedari, Hanumakonda.
Cell : 9154466212

# కార్యకర్తలను కాపాడుకుంటా

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో కాంగ్రెస్ నుంచి చేరికలు





మంత్రి ఎర్రబెల్లికి మద్దతు పలుకుతున్న యువచైతన్య యూత్ సభ్యులు

పాలకుర్తి/పాలకుర్తిరూరల్ నవంబర్ 21 : పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మంత్రి, పాలకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో దర్దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన యాదవ సంఘం నాయకులు పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే తొర్రూరుకు చెందిన మహమ్మద్ షేక్ ఇమామ్, యువ చైతన్యయూత్ క్లబ్ సభ్యులు, పాలకుర్తికి చెందిన కత్తుల అశోక్, ముత్తారం గ్రామం గుట్టకింద తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మల్లంపెల్లి గ్రామ నుంచి గౌడ కులస్తులు పెద్దగిరిగాని జనార్దన్, సొసైటీ అధ్యక్షుడు గిరగాని ఐలయ్య, పాలకుర్తికి చెందిన నూన సోమన్న, కడమంచి శ్రీను, కన్న రాజు, శిలువటి రాజు, కడమంచి మహేశ్‌తోపాటు పలువురు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు.

వల్మిడికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లోకి చేరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. కాగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.